జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
గురువారం | 8 | మే. 2025 | పేజీలు 7



# వైద్య కళాశాల భవన నిర్మాణ పనుల శంకుస్థాపనకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

డిప్యూటీ సీఎం, మంత్రుల పర్యటనను విజయవంతం చేయాలి

ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి వద్ద ఏర్పాట్లను తనిఖీ జిల్లా కలెక్టర్



వివరాలు 2లో

# ఆదర్శవంతంగా రఘునాథపాలెం మండలం తీర్చిదిద్దుతాం

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

మంచి రోడ్లు ఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యం

కుటుంబంలో ఒకరు బాగా చదువుకుంటే పేదరికం దూరం

లాభసాటి పంటలు ఆయిల్ పామ్ సాగు చేసి రైతులు బాగుపడాలి

రఘునాథపాలెం మండలంలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల

5 లో






# వైద్య విద్యార్థులకు మహర్దశ

35 ఎకరాలు, 166 కోట్లు తో భవనాల నిర్మాణం

నేడు మెడికల్ కళాశాలకు భవనాలకు శంకుస్థాపన

వేడుకలో పాల్గొననున్న అమాత్యులు భట్టి, తుమ్మల, రాజనర్సింహ, పొంగులేటి

వివరాలు 3లో


# రోడ్డెక్కిన అన్నదాత... ఎర్రటి ఎండలో ఆందోళన..

7 లో



## ఢిల్లీలో కమ్యూనికేషన్, ఐటీ స్టాండింగ్ కమిటీ సమావేశానికి హాజరైన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

ఖమ్మం ప్రతినిధి, ప్రజా జ్యోతి : ఢిల్లీలో బుధవారం జరిగిన కమ్యూనికేషన్ మరియు ఐటీ స్టాండింగ్ కమిటీ సమావేశానికి ఆ కమిటీ చైర్మన్ ఆహ్వానం మేరకు.. ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి బుధవారం హాజరయ్యారు. స్వయానా కమ్యూనికేషన్, ఐటీ స్టాండింగ్ కమిటీ సభ్యులైన రఘురాం రెడ్డి.. ఆ కమిటీ చైర్మన్ నిషికాంత్ దూబే సారథ్యంలో పార్లమెంట్ లో జరిగిన ఈ కీలక సమావేశానికి హాజరై..డిజిటల్ ఇండియా, హాకింగ్ నివారణ తదితర పలు అంశాలపై చర్చించారు. పార్లమెంట్ లో ఈ ప్రత్యేక భేటీ సందర్భంగా.. ఎంపీ రామసహాయం ఢిల్లీ పర్యటన కొనసాగుతోంది.



## మే 10 లోపు ఈ.డి.సి. సెంటంలో పనిచేసేందుకు ఆసక్తి గలవారు దరఖాస్తు చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ఖమ్మం ప్రతినిధి, ప్రజా జ్యోతి :** మే 10 లోపు ఈ.డి.సి. సెంటర్ నందు పని చేసేందుకు ఆసక్తి గలవారు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రపంచ బ్యాంకు మద్దతుతో తెలంగాణ ప్రభుత్వం ఎం.ఎస్.ఎం.ఈ. పనితీరును పెంచడం, వేగవంతం చేయడం కోసం (ఆర్.ఏ.ఎం.పి ) ర్యాంప్ కార్యక్రమం క్రింద జిల్లా ఇండస్ట్రీస్ సెంటర్ వద్ద ఎంటర్ ప్రైజ్ డెవలప్మెంట్ సెంటర్ (ఈ.డీ.సి) లను ఏర్పాటు చేస్తుందని, ఈ.డి.సి. సెంటర్లు చిన్న, సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమల మార్కెట్ పెంపు, రుణాల సమీకరణ, అభివృద్ధికి తోడ్పాటును అందిస్తాయని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లాలలో ఏర్పాటు చేసే ఈ.డి.సి. కేంద్రాల వద్ద ఒక మేనేజర్, ఒక అసిస్టెంట్ మేనేజర్ లను నియమించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుని దరఖాస్తులను ఆహ్వానిస్తుందని కలెక్టర్ తెలిపారు. మేనేజర్ కు వయో పరిమితి 32 ఏళ్ళ వయస్సు, 5 నుంచి 10 సంవత్సరాల అనుభవం, అసిస్టెంట్ మేనేజర్ కు 27 ఏళ్ళ వయస్సు, 3 నుంచి 5 ఏళ్ళ అనుభవం ఉండాలని అన్నారు. గ్రాడ్యుయేషన్ లేదా పోస్ట్ గ్రాడ్యుయేషన్ మేనేజ్మెంట్, కామర్స్ లేదా ఇంజనీరింగ్ బ్యాక్ గ్రౌండ్ తో పూర్తి చేసుకున్న అభ్యర్థులు మే 10 లోగా తమ దరఖాస్తులను సమర్పించాలని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఇతర వివరాల కోసం www.nimsme.gov.in అనే వెబ్ సైట్ లేదా సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జనరల్ మేనేజర్, పరిశ్రమల శాఖ కార్యాలయాన్ని సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## జిల్లా డి ఇ, ఎడిలతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం

### విద్యుత్ జిల్లా అధికారి ఇనుగుర్తి శ్రీనివాసాచారి



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** బుధవారం విద్యుత్ శాఖ ఖమ్మం జిల్లా సూపరిండెంట్ ఇంజనీర్ ఇ .శ్రీనివాసచారి, జిల్లా నోడల్ ఆఫీసర్ నాగప్రసాద్ జిల్లా లోని డిఈ లు, ఏడీలతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఇట్టి సమీక్ష సమావేశంలో వేసవి కాలానికి అనుగుణంగా అదనపు ట్రాన్స్ఫార్మర్లు మంజూరు మరియు వాటి యొక్క పనుల వివరాలను, 33 కెవి ఇంటర్ లింకింగ్ పనుల వివరాలను, విద్యుత్ భద్రత వారోత్సవాల గురించి మరియు 33 కెవి, మరియు11 కెవి లైన్స్ మెయింటెనెన్స్ గురించి సమీక్షించారు. ఇట్టి సమావేశంలో డి ఈ టి బాబురావు, డి ఈ ఏం ఆర్ టి బద్రుపవర్, ఖమ్మం డిఇ నంబూరి మాధవ్, రూరల్ డి ఈ నాగేశ్వరరావు, వైరా డి ఈ శ్రీనివాస రావు, సత్తుపల్లి డి ఈ రాములు , కన్స్ట్రక్షన్ డి ఈ హీరాలాల్ ఏడీలు పాల్గొన్నారు.

## రాచమల్ల మృతికి మట్టా నివాళి



**సత్తుపల్లి, మే 7 (ప్రజా జ్యోతి) :** మండల పరిధిలోని గంగారం గ్రామంలో గల మాజీ సర్పంచ్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాచమల్ల సత్యనారాయణ అనారోగ్యంతో బుధవారం మృతి చెందినారు. ఆయన మరణ వార్త తెలుసుకున్న సీనియర్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఆయన పార్థివ మృత దేహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. మంచి నాయకుడిని కోల్పోయా అంటూ ప్రగాఢ సానుభూతి,సంతాపం వ్యక్తం చేశారు. అదే గ్రామానికి చెందిన పొట్లపల్లి సీతమ్మ మహాలక్ష్మి ఇటీవల మరణించిగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి,మృతి కి గల కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు ఓదార్పునిచ్చారు. నివాళులు అర్పించిన వారిలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు శివ వేణు గంగారం కాంగ్రెస్ నాయకులు కోలగట్ల చెన్నారావు,కావేటి అప్పారావు,గ్రామస్తులు ఉన్నారు.

# తలసేమియా పిల్లలకు అండగా ఉందాం

### గ్రామాల్లో, పట్టణాల్లో హెచ్.బీ.ఏ.2 టెస్ట్ లు నిర్వహిస్తున్నాం

### సంకల్ప స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ ద తలసేమియా దినోత్సవం

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న డీ.ఎం.హెచ్.వో. డా.కళావతిబాయి, ఏసీపీ నర్సయ్య

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక తలసేమియాతో బాధపడుతున్న పిల్లలకు తల్లిదండ్రులతోపాటు ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు అండగా ఉంటాయి. ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లలకు ఏదో అయిందని బాధపడొద్దు. ఎలాంటి సహకారం కావాలన్నా ప్రభుత్వం తరుపున అందిస్తాం' అని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. కళావతిబాయి అన్నారు. బుధవారం ఖమ్మం పట్టణంలోని సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో "ప్రపంచ తలసేమియా దినోత్సవం" ఖమ్మంలోని ఐ.ఎం.ఏ. హాలులో నిర్వహించారు. ఈ సంధర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న డీ.ఎం.హెచ్.ఓ. డా. కళావతి బాయి మాట్లాడుతూ తాను చదువుకునే రోజుల్లో తలసేమియా గురించి అప్పుడప్పుడు వినేవాళ్లమని, ఇప్పుడు ఈ తలసేమియాతో బాధపడే పిల్లలు ఎక్కువమంది ఉన్నారని పేర్కొన్నారు. జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాలతోపాటు గ్రామాలు,పట్టణాల్లో తలసేమియాతో బాధపడే పిల్లలు ఎంతమంది ఉన్నారని ప్రభుత్వం తరుపున సర్వే నిర్వహిస్తున్నామని తెలిపారు. తలసేమియా పాజిటివ్ ఉన్న వారికి మందులు, ట్రీట్మెంట్ ఇస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తలసేమియా పిల్లలను చూస్తుంటే ఆనందంగా ఉందని, తాను 2018%-%19 ఏడాదిలో చూసిన పిల్లలు ఎదిగారన్నారు. తలసేమియా పిల్లల తల్లిదండ్రులు ఆందోళనకు గురి కావద్దని ఎటువంటి సహకారం కావాలన్నా





తాను అందిస్తానని చెప్పారు. తలసేమియా పాజిటివ్ ఉన్న వారు తలసేమియా లేని వారిని వివాహం చేసుకోవచ్చునని పేర్కొన్నారు. ఇద్దరికి పాజిటివ్ ఉంటే పిల్లల్ని కనకుండా ఉండటమే మంచిదన్నారు. తలసేమియా పిల్లలు చదువుపై దృష్టి పెట్టాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలకు ఏమీ కాదనే విధంగా ప్రవర్తించాలన్నారు. తలసేమియా దినోత్సవాన్ని నిర్వహించిన సంకల్ప స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు అనితను డీ.ఎం.హెచ్.వో. అభినందించారు. ఏ.ఆర్,ఏ.సీ.పీ. ఎన్.నర్సయ్య మాట్లాడుతూ తలసేమియా చిన్నారులకు సేవ చేసే కార్యక్రమంలో తమను భాగస్వామ్యం చేస్తున్నందుకు ఆనందంగా ఉందన్నారు. ఖమ్మం జిల్లాలో సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ తలసేమియా చిన్నారులకు అందిస్తున్న సేవలు ఎనలేనివన్నారు. చిన్నారులకు దాతలు అందిస్తున్న సహకారం వారి గొప్ప మనుసును చాటుకుంటుందన్నారు. ఓలీవ్ క్రిప్టో సిస్టమ్స్ సీ.ఈ.వో.జి.భారవి మాట్లాడుతూ తలసేమియా చిన్నారులకు అండగా ఉండేందుకు తాను ఖమ్మం వచ్చినట్లు తెలిపారు. చిన్నారులకు ఎల్లప్పుడు అండగా ఉంటూ సంకల్ప సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యమవుతానని తెలిపారు. ఈ సంధర్భంగా జే.ఈ.ఈ.మెయిన్స్లో ఎస్టీ కెటగిరిలో ఆల్ఇండీయా 21వ ర్యాంక్ సాధించిన తలసేమియా చిన్నారి అర్జున్ను, పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన చిన్నారులను ఘనంగా సత్కరించారు. సంస్థ బాధ్యురాలు ప్రొద్దుటూరి అనిత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తలసేమియా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వెంకటరమణ, వైద్యులు డి.నారాయణమూర్తి, జంగాల సునీల్ కుమార్, కొల్లి అనుదీప్, సాయిబార్గవ్, జాబిశెట్టి రేణుక, లక్ష్మీదీప, వికాస తరంగణి పోలా శ్రీనివాస్, పులిపాటి ప్రసాద్, సంస్థ బాధ్యులు పావని, కస్తూరి, పి.రవిచంద్ర, పి.ఉదయ్భాస్కర్, పి.వంశీకిరిటీ, పి.ప్రియా, ఎన్.ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య కళాశాల భవన నిర్మాణ పనుల శంకుస్థాపనకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** నేడు నిర్వహించనున్న ప్రభుత్వ వైద్య కళాశాల నూతన భవన నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమం, మంత్రుల పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఖమ్మం జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని తనిఖీ చేశారు. డిప్యూటీ సీఎం, మంత్రుల పర్యటన ఏర్పాట్లను ఆదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, మాతా శిశు సంరక్షణ కేంద్రం, జిల్లా ఆసుపత్రిని కలియతిరిగి క్షుణ్ణంగా పరిశీలించారు. రోగులు, వారి బంధువులతో మాట్లాడారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మే 8న జిల్లాలో వైద్యారోగ్యశాఖ సంబంధించిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, మంత్రులు దామోదర్ రాజనర్సింహ, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పార్లమెంట్ సభ్యులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొంటారని తెలిపారు. పర్యటనలో భాగంగా నూతనంగా నిర్మించే ప్రభుత్వ వైద్య కళాశాల భవనాలకు శంకుస్థాపన, పబ్లిక్ మీటింగ్ లో పాల్గొని, తర్వాత ఖమ్మం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శిస్తారని, వైద్య ఆరోగ్య శాఖ పనితీరుపై జిల్లా కలెక్టరేట్ లో సమీక్ష సమావేశం నిర్వహిస్తారని కలెక్టర్ వివరించారు. మంత్రుల సమీక్ష నేపథ్యంలో అధికారులు పూర్తి స్థాయిలో సన్నద్ధం కావాలని, సంబందించిన పూర్తి వివరాలతో హాజరుకావాలని కలెక్టర్ సూచించారు. ఖమ్మం జిల్లా ఆసుపత్రికి అవసరమైన వైద్య పరికరాలు, స్టాఫ్, రోగులకు మెరుగైన సేవలు అందించేందుకు చేపట్టాల్సిన కార్యాచరణ ప్రతిపాదనలు సిద్ధం చేసుకోని వివరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కిరణ్ కుమార్, వైద్య శాఖ ఇఇ ఉమామహేశ్వర రావు, వైద్య శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# వైద్య విద్యార్థులకు మహర్దశ

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వైద్య విద్యకు మహర్దశ పట్టనుంది. ఖమ్మం మెడికల్ కళాశాలకు అత్యాధునిక హంగుల తో కార్పొరేట్ తరహాలో కొత్త భవనాలకు గురువారం అమాత్యులు తుమ్మల నాగేశ్వరరావు, దామోదర్ రాజనర్సింహ చేతుల మీదుగా భూమి పూజ మహోత్సవం నిర్వహించనున్నారు పాల్గొననున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి అనుసంధానంగా నిర్వహించనున్న మెడికల్ కళాశాల ప్రస్తుతం చాలీచాలని భవనాలలో తరగతులు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక చొరవతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ఖమ్మం మెడికల్ కళాశాలకు నూతన భవనాల నిర్మాణానికి చర్యలు చేపట్టారు. రఘునాథపాలెం మండలం బల్లేపల్లి శివారులో 35.03 ఎకరాలలో 166 కోట్ల వ్యయంతో మెడికల్ కళాశాల నూతన భవనాలను మంత్రి తుమ్మల మంజూరు చేయించారు. ఈ నూతన శంకుస్థాపన వేడుకలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మరియు రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. భవిష్యత్తు అవసరాల దృష్ట్యా ఖమ్మం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి అనుసంధానంగా ఉన్న ఖమ్మం మెడికల్ కళాశాల మెడికల్ కళాశాల నిర్మాణం అద్భుతంగా అత్యాధునికంగా ఉండాలని మంత్రి తుమ్మల సంకల్పం. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని అన్ని వసతులతో మెరుగైన సౌకర్యాలు కల్పించేలా ప్రణాళికలు చేశారు. కార్పొరేట్ వైద్య కళాశాలలను తలదన్నేలా నిర్మాణం చేపట్టేందుకు మంత్రి తుమ్మల కంకణం కట్టుకున్నారు. పనులు శరవేగంగా నాణ్యత ప్రమాణాలతో నిర్మాణం చేసేలా ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతున్నారు. భవిష్యత్తులో విశ్వవిద్యాలయం ఏర్పాటు, ఇతర అవకాశాలకు అనుగుణంగా దీనిని అత్యాధునిక వసతులతో రూపకల్పన చేశారు.

**పేద విద్యార్థులకు వరం**

మెడికల్ విద్య శ్రీమంతులకు మాత్రమే అవకాశం ఉండేది. కానీ ఖమ్మంలో ప్రభుత్వం ఆసుపత్రికి అనుసంధానంగా ఉన్న వైద్య కళాశాల ప్రతిభ గల పేద విద్యార్థులకు వరంగా మారింది. అత్యాధునిక సౌకర్యాలతో అత్యుత్తమ అధ్యాపకులతో కార్పొరేట్ కు దీటుగా నిర్మించేలా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక చొరవ చూపుతున్నారు. అభివృద్ధి అనే మంత్రాన్ని మంత్రి పదవితో ఏ ఒక్క అవకాశాన్ని వదలకుండా అవిశ్రాంతంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధికి మంత్రి తుమ్మల కృషి చేస్తున్నారు. వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలకు,ఏజెన్సీ గిరిజనులకు వైద్య మరింత చేరువ చేసేలా చర్యలు చేపడుతున్నారు.

# ట్రాఫిక్ సదుపాయాల కోసం రోడ్డుల విస్తరణ పై మున్సిపల్ కమిషనర్ సమీక్ష

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ విభాగాలతో కలిసి మున్సిపల్ కమిషనర్ రైల్వే స్టేషన్ రోడ్, కస్బా బజార్ రోడ్, మున్సిపల్ ఆఫీస్ నుండి రైల్వే స్టేషన్ వరకు ఉన్న ప్రధాన రహదారులను సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా, ఆయా ప్రాంతాల్లో ట్రాఫిక్ తీవ్రంగా ఉండటం వలన వ్యాపారులు మరియు స్థానికులు రోడ్లను వెడల్పు చేయాల్సిన అవసరాన్ని కమిషనర్ కి తెలియజేశారు. ప్రజల విజ్ఞప్తిని పరిశీలించిన కమిషనర్, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ అధికారులతో కలిసి రోడ్లను ఎంతవరకు విస్తరించవచ్చో, ఏ ప్రాంతాల్లో ఆక్రమణలు ఉన్నాయో, ట్రాఫిక్‌కు అడ్డంకిగా మారుతున్న అంశాలేమిటో పరిశీలించారు. అవసరమైన చోట ఆక్రమణ తొలగింపు, రోడ్ వెడల్పుపై చర్యలు చేపట్టాలని. ఇంతకేకాదు, రానున్న వర్షాకాలంలో నగరంలోని వరద నీరు సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకోవాల్సిన నేపథ్యంలో, ఆయా ప్రాంతాల్లో డ్రైనేజీ వ్యవస్థను కూడా సమీక్షించారు. ఇప్పటికే ఉన్న కాలువలను శుభ్రం



చేయడం, అవసరమైతే కొత్త కాలువలు నిర్మించాల్సిన అంశాలను ఇంజనీరింగ్ అధికారులతో చర్చించారు. ఈ సందర్శనలో టౌన్ ప్లానింగ్ అధికారులు, మున్సిపల్ ఇంజనీర్లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖలో అందరికీ పెన్షన్ సౌకర్యం కల్పించాలి

**ఈపిఎఫ్ నుండి జిపిఎఫ్ చేయాలి**

**టిజియుఈఈయు, సిఐటియు**

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక విద్యుత్ శాఖలో పనిచేసే ఉద్యోగులకి, కార్మికులకి, ఆర్టిజన్ అందరికీ పెన్షన్ సౌకర్యం కల్పించాలని ఈరోజు రాష్ట్రవ్యాప్త ఆందోళనలో భాగంగా ఖమ్మం ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు అనుబంధ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఎస్ ఈ ఆఫీసు నందు దరఖాస్తు ఇవ్వడం జరిగినది. శాఖలో చాలా తక్కువ మంది ఉద్యోగులు ఉన్నారని నిరంతరం కష్టపడి పని చేస్తున్నారని అహర్నిశలు కష్టపడి పనిచేసే ఉద్యోగులకు అందరికీ టెన్షన్ సౌకర్యం కల్పించాలని ఈపీఎఫ్ నుండి జి పీఎఫ్ కి మార్చాలని డిమాండ్ చేస్తూ ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేయడం జరుగుతుంది అని ఖమ్మం జిల్లా కమిటీ పేర్కొన్నది. ఇదే రోజు కార్మికుల హక్కుల కోసం పనిచేసిన మాజీ రాష్ట్ర కార్యదర్శి కిరణ్ కి నివాళులు అర్పించడం జరిగినది. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఉపాధ్యక్షులు .ఎం .ప్రసాద్ జిల్లా కార్యదర్శి కామినేని నాగేశ్వరరావు. జిల్లా నాయకులు, గంట శ్రీనివాసరావు ఎల్వి కృష్ణారావు ,ఎం. రాధ తదితరులు పాల్గొన్నారు.



## ఖమ్మం నగరంలో మెకానైజ్డ్ స్లీపింగ్ మిషన్ ప్రారంభం




**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో రహదారుల శుభ్రతను మెరుగుపరిచే దిశగా మరో కీలక అడుగు వేసింది. నగరంలోని మొత్తం 60 కిలోమీటర్ల రహదారులను రోజూ శుభ్రం చేయడం కోసం ఓ ఆధునిక మెకానైజ్డ్ స్లీపింగ్ మిషన్‌ను కొనుగోలు చేసి సేవలోకి తీసుకొచ్చారు. ఈ మిషన్ ద్వారా మానవీయ శ్రమను తగ్గించడంతో పాటు శుభ్రత పనులను వేగంగా, సమర్థవంతంగా నిర్వహించవచ్చు. మెకానైజ్డ్ సిస్టమ్ ద్వారా రోజుకు సుమారు 60 కిలోమీటర్ల రహదారులను శుభ్రం చేయడం సాధ్యమవుతుంది. బుధవారం ఖమ్మం నగరంలోని ఎన్టీఆర్ సర్కిల్ నుండి బల్లేపల్లి స్టేజ్ వరకు ఈ స్లీపింగ్ మిషన్ ట్రయల్ రన్‌ను నిర్వహించారు. ఈ ట్రయల్ ద్వారా మిషన్ సామర్థ్యాన్ని పరిశీలించి, నగరంలోని ఇతర ప్రాంతాల్లో కూడా దీన్ని అమలులోకి తీసుకురావాలని యోచిస్తున్నారు. నగర శుభ్రత కోసం మెకానైజ్డ్ స్లీపింగ్ విధానాన్ని ప్రవేశపెట్టడం ద్వారా ఖమ్మం మెరుగైన జీవన ప్రమాణాలు, పరిశుభ్రమైన పరిసరాలను అందించే దిశగా ముందడుగు వేసిందని కమిషనర్ పేర్కొన్నారు.

## ఆపరేషన్ సింధూర్ విజయవంతం పట్ల భారత త్రివిధ దళాలకు మాజీ ఎంపీ నామ అభినందనలు

**17వ లోక్ సభలోనే పీఓకేను ఇండియన్ కాశ్మీర్‌గా చేయాలని కేంద్రాన్ని కోరా మాజీ ఎంపీ నామ**



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక పహల్గామ్ దాడి అనంతరం ఉగ్ర నిర్మూలన లక్ష్యంగా దేశ భద్రత కోసం ప్రాణాలు తెగించి పోరాడుతున్న భారత త్రివిధ దళాలు (ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్) ధైర్య సాహసాలను మనం ఎప్పటికీ మరవలేమని ఈ సందర్భంగా చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం అవటం పట్ల భారత త్రివిధ దళాలుకు అభినందనలు తెల్పుతూ బీఆర్ఎస్ మాజీ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు బుధవారం ఒక పత్రిక ప్రకటన విడుదల చేసారు. బుధవారం తెల్లవారుజామున భారత భద్రతా దళాలు విజయవంతంగా నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ ద్వారా మళ్లీ ఒకసారి భారత పౌరులకు భద్రత కల్పించేందుకు సైన్యం ఎంత నిబద్ధతతో పనిచేస్తుందో ప్రపంచానికి చూపించిందని కొనియాడారు. ఈ విజయవంతమైన ఆపరేషన్‌ను అభినందిస్తూ భారత సైనికులకు నామ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. గత పదిహేడవ లోక్ సభలో చారిత్రాత్మక ది జమ్మూ %ద% కాశ్మీర్ రీ ఆర్గనైజేషన్ సవరణ బిల్ లోక్ సభ లో ప్రవేశపెట్టినప్పుడు తమ నాయకుడు కేసీఆర్ సూచనలకు అనుగుణంగా నాడు బిఆర్ఎస్ లోక్ సభ ఫ్లోర్ లీడర్ గా ఆ బిల్లుకు మద్దతు తెల్పడం తో పాటు పీఓకేను ఇండియన్ కాశ్మీర్ గా చేయండని నాటి కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగిందని ఈ సందర్భంగా నామ గుర్తు చేసుకున్నారు.

ప్రవేశాలకు జూనియర్ కాలేజీ సిబ్బంది ప్రచారం

## ఉత్తమ ఫలితాలు అందిస్తున్న జూనియర్ కాలేజీ

**కళాశాల ప్రిన్సిపాల్ ఎన్, విజయ కుమారి**

**కారేపల్లి, మే 7, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల కేంద్రంలో గల జూనియర్ కాలేజీలలో విద్యార్థులకు ప్రభుత్వం మౌలిక వసతులు అందజేస్తుందని ఇంటర్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు వస్తున్నాయని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్స్ తీసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ ఎన్. విజయ కుమారి అన్నారు. మండల పరిధిలోని విశ్వనాథపల్లి, పేరేపల్లి, పోచారం, గేట్ కారేపల్లి, ఖమ్మం, రఘునాథపాలెం, గోవింద్ రాల, ఇల్లందు ప్రాంతాల్లో బుధవారం ఇంటింటికి తిరుగుతూ విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి కరపత్రాలను అందజేస్తూ కళాశాలలో చేరవలసిందిగా సిబ్బంది ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. ప్రభుత్వ జూనియర్ కళాశాల కారేపల్లి 2024 బి25 మార్చి రిజల్ట్స్ 70% రిజల్ట్ తీసుకొని వచ్చి ఖమ్మం జిల్లాలో మంచి స్థానంలో ఉందన్నారు. కార్పొరేట్ స్థాయి విద్యకు దీటుగా గ్రామీణ ప్రాంత విద్యార్థులు మంచి ప్రతిభ కనబరుస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల కోసం మౌలిక వసతులను సమకూరుస్తుందని తెలిపారు. కళాశాలలో చేరే విద్యార్థులకు ఉచిత హాస్టల్ వసది, పాఠ్యపుస్తకాలు, బస్సు పాస్, ఎంసెట్ కోచింగ్ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కళాశాలలో ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



## భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులలో దరఖాస్తుల స్వీకరణ

**తహాశీల్దార్లు పున్నంచందర్, రాంబాబు**



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని, గ్రామాల్లో చేపడుతున్న రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తుల స్వీకరిస్తున్నట్లు తహాశీల్దార్లు ఏ. పున్నం చందర్, ఆర్. రాంబాబు లు అన్నారు. మంగళవారం బోనకల్ మండలం జానకిపురం, రామాపురం గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, భూ సమస్యలకు సంబంధించి రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా తహాశీల్దార్లు మాట్లాడుతూ, రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి చట్టాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, ముటేషన్, నిషేధిత భూములు, ఆర్ఓఆర్ మార్పులు చేర్పులు వంటి సేవలు సులభతరం అవుతాయని తెలిపారు. రైతులకు, అధికారులకు సులభంగా అర్థం అయ్యేలా సామాన్య, గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి చట్టం ఉందన్నారు. హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు భూ భారతి లో అవకాశం ఉందన్నారు. పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం లభిస్తుందన్నారు. భూమి హక్కులు ఏ విధంగా సంక్రమించిన మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదు చేయవచ్చున్నారు. భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టంలో రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని తెలిపారు. భూదార్ కార్డుల జారీ జరుగుతుందన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం లభిస్తుందని తెలిపారు. గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని, మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి, ఎవరైనా ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దుచేసే అధికారం చట్టంలో ఉందన్నారు హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు, భూమి హక్కులు ఉంది రికార్డులో లేనివారు హక్కుల రికార్డులో నమోదు చేయించుకోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరం లోగా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా జానకిపురం గ్రామంలో చేపట్టిన రెవెన్యూ సదస్సులో భూ సమస్యలకు సంబంధించి 100, రామాపురం గ్రామ రెవెన్యూ సదస్సులో 45 దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులకు అధికారులు రశీదులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బోనకల్ మండల ఆర్ఐలు నవీన్, మైథిలి, అధికారులు పాల్గొన్నారు.

## నేడు కోట మైసమ్మ ఆలయ ప్రాంగణంలో వేలం

**కారేపల్లి, మే 7, ప్రజా జ్యోతి :** సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి గ్రామం కోట మైసమ్మ దేవాలయం ప్రాంగణంలో గల దుకాణాల సముదాయం, కొబ్బరి చిప్పలు ప్రోగు చేయడంకు సంబంధించి బహిరంగ వేలం పాటలు నేడు గురువారం నిర్వహిస్తున్నట్లు దేవాదాయ శాఖ ఎగ్జిక్యూటివ్ అధికారి వేణుగోపాలచార్యులు తెలిపారు. ఆలయ ప్రాంగణంలో బుధవారం ఆయన మాట్లాడుతూ దుకాణాల సముదాయము టెంటు సామాన్లు సప్లై చేయుట కొబ్బరి చిప్పలు పోగు చేయుట గూర్చి వేలం ఆసక్తి కలవారు డిపాజిట్ చెల్లించి పాటలు పాల్గొనాలని కోరారు. వేలం పాటలు కేవలం ఒక సంవత్సరం కాలానికి మాత్రమే పరిమితి ఉంటుందన్నారు. ఈ వేలంపాట కమీషనర్, దేవాదాయశాఖ, హైద్రాబాద్ వారి ఉత్తర్వులకు లోబడి యుండును. ఈ వేలంపాటలో పాల్గొనువారు డిపాజిట్ చెల్లించి వేలంపాటలో పాల్గొన వలెను. దేవస్థానమునకు బకాయి ఉన్నవారు కాని, దేవస్థానము సొమ్ము చెల్లింపులో జాప్యము చేసినవారు, దేవాదాయశాఖ ఉద్యోగస్తులు, మైనర్లు బహిరంగవేలంలో పాల్గొనుటకు అనర్హులు అని తెలిపారు. హెచ్చుపాటదారుడు డిపాజిట్తో సంబంధం లేకుండా హెచ్చుపాట మొత్తంలో సగం సొమ్ము, పాట ముగిసిన వెంటనే చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన పేర్కొన్నారు.

# విద్యార్థుల సంఖ్య పెంచేలా పకడ్బందీగా బడి బాట నిర్వహించాలి

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ**

**జిల్లా కలెక్టరేట్ లో పాలేరు అసెంబ్లీ సెగ్మెంట్ ప్రభుత్వ పాఠశాలలపై సమీక్షించిన అదనపు కలెక్టర్**



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక విద్యార్థుల సంఖ్య పెంచేలా పకడ్బందీగా బడి బాట నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు. బుధవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో పాలేరు అసెంబ్లీ సెగ్మెంట్ లోని ప్రభుత్వ పాఠశాలలపై సంబంధిత అధికారులు, ప్రధానోపాధ్యాయులతో సమీక్షించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాల, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లోని విద్యార్థుల సంఖ్య ఆధారంగా అవసరమైన మేర ఉపాధ్యాయులను మండలంలో ఎప్పటికప్పుడు అడ్జస్ట్ చేసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. పాఠశాలల్లో చేపట్టవలసిన పనులు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టాలని ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను పాటించాలని హెడ్ మాస్టర్ లకు సూచించారు. బడి బాట కార్యక్రమం జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. గ్రామాలలో ఎంత మంది పిల్లలు ఉన్నారు, ఏ పాఠశాలలో చదువుతున్నారు, మన పాఠశాలలకు వచ్చేందుకు తీసుకోవాల్సిన చర్యలు, ప్రభుత్వ పాఠశాలల్లో సాధించిన విజయాలు, సౌకర్యాలపై విస్తృతంగా ప్రచారం, తల్లిదండ్రులకు అవగాహన కల్పించి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని అన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలకు మహిళా సంఘాల ద్వారా ఏకరూప దుస్తులు కుట్టి పాఠశాలలకు వస్తాయని, వీటి నాణ్యతను ముందుగా పరిశీలించాలని అన్నారు. ప్రతి విద్యార్థికి ఏక రూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ పంపిణీ చేయాలని, ఆ దిశగా అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. మే 15 నాటికి విలేజ్ ఎడ్యుకేషన్ రిజిస్టర్ అప్ డేట్ చేయాలని, ఈ ప్రక్రియ ను జిల్లా విద్యాశాఖ అధికారి ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. త్రాగు నీటి సరఫరా సమస్యలు, అదనపు తరగతి గదులు అవసరాలు ఉన్న పాఠశాల వివరాల ప్రతిపాదనలు అందించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. సత్యనారాయణ, సిఎంఓ వై. రాజశేఖర్, ఏఎంఓ కే. రవి కుమార్, ప్లానింగ్ కోఆర్డినేటర్ సి.హెచ్ రామకృష్ణ, ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ, హై స్కూల్ హెడ్మాస్టర్లు, కేజీబీవీ ప్రత్యేక అధికారులు, ఎంపీడీలు, ఏ.పి.ఎం లు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అంకుర హాస్పిటల్ వైద్యుల ఘనత

**30 రోజుల బాలునికి హై రిస్క్ సర్జరీ సక్సెస్**

**మూడున్నర గంటలు శ్రమించి బ్రెయిన్ సర్జరీ**

**బాలుని సర్జరీలో పాల్గొన్న ప్రముఖ న్యూరో సర్జన్ డా.వరుణ్ జొన్నలగడ్డ, డా. రాకేష్ బృందం**

**అంకుర హాస్పిటల్‌కు జీవితాంతం రుణపడి ఉంటామన్న బాలుని తల్లిదండ్రులు**

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక పీడియాట్రిక్ వైద్య సేవల్లో అగ్రగామిగా కీర్తి గడించిన ఖమ్మం అంకుర హాస్పిటల్స్‌లో 30 రోజుల వయసున్న బాలునికి హై రిస్క్ బ్రెయిన్ సర్జరీ విజయవంతంగా పూర్తి చేసి ప్రాణం పోశారు. అసలే నెలల తక్కువగా పుట్టడం, మరో పక్క బ్రెయిన్‌లో నరాలు చిట్లిపోయి తీవ్రంగా రక్త స్రావం జరగడంతో సదరు బాలుడు పూర్తిగా అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. ఈ నేపథ్యంలో పలు ప్రయివేటు హాస్పిటల్స్‌కు తిప్పినా బాలునికి సరైన వైద్యం అందక పోవడంతో చివరికి అంకుర హాస్పిటల్స్‌లో ఉన్న అత్యాధునిక సాంకేతిక సర్జరీ పరికరాలతో బాలునికి బ్రెయిన్ సర్జరీని సక్సెస్ ఫుల్‌గా పూర్తిచేసిన డా.వరుణ్ జొన్నలగడ్డ, డా.శ్వేత, డా.అపర్ణ, డా.రాకేష్, డా.జాకీర్, వైద్య బృందం ఈ మేరకు విజయవంతంగా పూర్తిచేసినట్టు బుధవారం ఖమ్మంలో మీడియాకు తెలిపారు. ఇందుకు సంబంధించి అంకుర హాస్పిటల్స్ వైద్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గానికి చెందిన దంపతులకు బాలుడు నెలల తక్కువగా పుట్టడంతో పాటు బ్రెయిన్‌లో నరాలు చిట్లిపోయిన మెదడు అంతా రక్త స్రావమై బాలుడు ఉలుకుపలుకూ లేకుండా అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. దీంతో బాలుని తల్లిదండ్రులు ఆందోళన చెంది ఖమ్మంలోని వివిధ హాస్పిటళ్లలో చూపించినా బ్రెయిన్‌లో రక్త స్రావం జరిగిందనీ, విజయవాడ లేదా హైదరాబాద్ తీసుకెళ్లాలని సూచించారు. దీంతో అంతదూరం వెళ్లలేని ఆ దంపతులు విజయవాడలోని ఒక ప్రముఖ పిల్లల వైద్యశాలకు తరలించారు. విజయవాడలోని వైద్య బృందం కూడా తమ వద్ద ఇంత పెద్ద రిస్క్ ఆపరేషన్ చేయలేమని చేతులెత్తేయడంతో హైదరాబాద్‌కు వెళ్లే స్తోమత లేక చివరికి ఖమ్మంలోని అంకుర హాస్పిటల్‌ను సంప్రదించారు. ప్రముఖ న్యూరో సర్జన్ డా.వరుణ్ జొన్నలగడ్డ ద్వారా బాలుని అంకుర హాస్పిటల్‌లో బ్రెయిన్ సర్జరీ చేసేందుకు ముందుకు రావడంతో బాలుని తల్లిదండ్రుల కోరిక మేరకు ఆపరేషన్‌కు సిద్ధం చేశారు. అనంతరం న్యూరో సర్జన్ డా.వరుణ్ జొన్నలగడ్డ నేతృత్వంలోని ఎనస్థీషియా వైద్యులు డా.ఎం. కోటేశ్వరరావు, డా.జ్యోత్స్న, పీడియాట్రిక్ ఇంటెన్సివిస్ట్ డా.అపర్ణ, డా.శ్వేత, ఓటీ స్టాఫ్, పలువురు వైద్య బృందం దాదాపు మూడున్నర గంటల పాటు శ్రమించి బాలుని బ్రెయిన్‌లో రక్త స్రావం జరిగిన సున్నితమైన ప్రదేశంలో విజయవంతంగా సర్జరీ పూర్తిచేశారు. అనంతరం బాలుని ఐసీయూకు తరలించి రెండు రోజుల పాటు వెంటలేటర్ సాయంతో వైద్యం అందించారు. అనంతరం బాలుని ఆరోగ్యం వేగంగా కోలుకోవడంతో వెంటిలేటర్ తొలగించి సాధారణ వార్డుకు తరలించారు. అనంతరం చిన్నారి ఆరోగ్యం నిలకడగా ఉండటంతో పాటు పూర్తిగా కోలుకోవడంతో బుధవారం డిశ్చార్జ్ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బాలుని తల్లిదండ్రులు మాట్లాడుతూ..తమ బాబుకు ప్రాణదానం చేసిన అంకుర హాస్పిటల్స్‌ను జీవితాంతం గుర్తుంచుకుంటామని తెలిపారు. అరుదైన వైద్య సేవలకు కేరాఫ్‌గా ఉన్న అంకుర హాస్పిటల్స్ అన్నింటా వైద్య సేవల్లో ముందు వరుసలో ఉందన్నారు. వైద్య బృందం మాట్లాడుతూ.. అంకుర హాస్పిటల్స్‌లో ఉన్న అత్యాధునిక ఎక్విప్‌మెంట్ సాయంతో నిపుణులైన వైద్యబృందం తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి అత్యంత సీరియస్ కేసును సైతం విజయవంతంగా పూర్తిచేసినట్టు వారు తెలిపారు. మీడియా సమావేశంలో అంకుర హాస్పిటల్స్ ఖమ్మం ఎండీ డా.రాకేష్, సిబ్బంది పాల్గొన్నారు.



# దేశంలో యుద్ధ వాతావరణం

### తీరు మార్చుకోని మోడీ

### హామీలపై ప్రజల్లో సన్నగిల్లుతున్న విశ్వాసం

### సిపిఐ జిల్లా కార్యవర్గ సమావేశంలో బాగం

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక పహల్గాం దాడి తర్వాత దేశంలో యుద్ధ వాతావరణం నెలకొందని సరిహద్దుల్లో ఉద్రిక్తత చోటు చేసుకుంటుందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్న దానిని తుద - ముట్టించాల్సిందేనని ఆయన తెలిపారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సమావేశం బుధవారం బెజవాడ రవి అధ్యక్షతన స్థానిక గిరిప్రసాద్ భవన్లో జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన హేమంతరావు మాట్లాడుతూ మోడీ ఆలోచనలో ఎటువంటి మార్పు లేదని ప్రజల గురించి కాకుండా సంపన్న వర్గాల గురించి మాత్రమే ఆలోచిస్తున్నారన్నారు. ముఖ్యంగా వ్యవసాయ కార్మికులకు సంబంధించి పని దినాలు తగ్గించడం, వ్యవసాయ రంగాన్ని పూర్తిగా విస్మరించడం జరుగుతుందని ఆయన తెలిపారు. దేశంలో నెలకొన్న ఉద్రిక్తతను మత ఉన్మాదులు అవకాశంగా తీసుకోకుండా చూడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో జాప్యం జరుగుతుండడంతో ప్రభుత్వం పట్ల విశ్వసనీయత సన్నగిల్లుతుందని హేమంతరావు తెలిపారు. రైతు ప్రభుత్వంగా చెప్పుకునే రైతు రుణమాఫీ, రైతు భరోసా విషయంలో ప్రభుత్వం లక్ష్యం దిశగా పని చేయలేదన్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారమే కేవలం 40 శాతం మాత్రమే రుణమాఫీ పూర్తయినట్లు తెలుస్తుందని హేమంతరావు అన్నారు. రైతు భరోసా నాలుగు ఎకరాల వరకు రైతుల ఖాతాల్లో వేశామని చెబుతున్నప్పటికీ అది కూడా అమలు కాలేదన్నారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో జరుగుతున్న జాప్యం రైతుల పాలిట శాపంగా మారిందని ఆయన తెలిపారు. కోతలు విధించడంతో పాటు కొనుగోళ్లలో లోపాలు ఉన్నాయని ఆయన తెలిపారు. రైతుల వద్ద నుంచి



ధాన్యం కొనుగోలు చేసే విషయంలో మిల్లర్లు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆయన తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ముఖ్యమంత్రి -వ్యాఖ్యలు ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశమయ్యాయని భవిష్యత్తులో ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉందని హేమంతరావు తెలిపారు. రాష్ట్రంలో వ్యవసాయ కార్మికులకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం పని దినాలను తగ్గించిందని సగాని -పని దినాలు తగ్గించడం వ్యవసాయ కార్మికుల జీవనోపాధిని దెబ్బతీయడమేనన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దీనిపై స్పందించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. రైతు బీమా, పంటల బీమా విషయంలో ఇబ్బందికర పరిస్థితులు ఎదురవుతున్నాయని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా పంటల బీమా అమలు కాకపోవడం శోచనీయమన్నారు. ప్రకృతి వైపరీత్యాలు ఇతరత్రా కారణాలతో పంటలు నష్టపోవడం జరుగుతుందని బీమా వర్తించక రైతులు ఆర్థికంగా చితికిపోతున్నారని హేమంతరావు తెలిపారు. శత వసంతాల సిపిఐ ముగింపు సభ ఖమ్మంలో జరగనుందని ఈ మహాసభకు 20 దేశాల నుంచి ప్రతినిధులు హాజరు కానున్నారన్నారు. ముగింపు సభకు ముందు మండల, జిల్లా, రాష్ట్ర జాతీయ మహాసభలు జరగనున్నాయని నిర్ణీత తేదీల్లో ఖమ్మంజిల్లాలోని అన్ని మండల మహాసభలను పూర్తి చేయాలని హేమంతరావు స్పష్టం చేశారు. కార్యక్రమాల నివేదికను జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ ప్రవేశపెట్టగా మహాసభలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ -మౌలానా తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శవంతంగా రఘునాథపాలెం మండలం తీర్చిదిద్దుతాం



**రఘునాథపాలెం, (ప్రజా జ్యోతి) :** స్థానిక ఆదర్శవంతంగా రఘునాథ పాలెం మండలం తీర్చిదిద్దుతున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. బుధవారంహాఃమంత్రి తుమ్మల నాగేశ్వరరావు రఘునాథపాలెం మండల కేంద్రంలో పర్యటించి 30 లక్షలతో చేపట్టిన ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘ భవనం మౌళిక సదుపాయ, కాంపౌండ్ గోడ నిర్మాణ పనులకు, ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి. ఎస్. నిధులు రెండు కోట్ల 33 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, సి.ఆర్.ఆర్. నిధులు ఒక కోటి రూపాయల అంచనా వ్యయంతో రఘునాథపాలెం రైస్ మిల్ నుండి ఖమ్మం ఇల్లందు రోడ్డు వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, సి.ఆర్.ఆర్. (ఎస్.సి.పి.) నిధులు ఒక కోటి 10 లక్షలతో ఎస్సీ కాలనీలో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్లు, డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూహాగ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, రోడ్లపై నీరు రాకుండా చూసుకోవడం, రోడ్లపై ఆక్రమణలు జరగకుండా చూడాలని అన్నారు. ప్రజలు ఒప్పుకుంటే మెయిన్ రోడ్ విస్తరణకు చర్యలు తీసుకుంటామని అన్నారు. మంచి రోడ్లు ఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని, నాగపూర్ నుంచి అమరావతికు జాతీయ రహదారి వస్తుందని, భూములు కోల్పోయే రైతులకు ముందుహాః5 లక్షలు ఎకరానికి ఇస్తామనిహాఃచెబితే, తాను కొట్లాడి 35 లక్షలుహాఃఇప్పించానని మంత్రి అన్నారు.హాఃఖమ్మం నగరానికి చుట్టు రింగ్ రోడ్డు వస్తుందని అన్నారు.

భూములు కోల్పోయిన రైతులకు దేశంలో ఎక్కడా ఎకరానికి 35 లక్షలు ఇచ్చిన దాఖలాలు లేవని, కేంద్ర ప్రభుత్వంతో తాను కొట్లాడి ఇప్పించానని, ఇదే జాతీయ రహదారికి ఆంధ్రప్రదేశ్ లో భూసేకరణ పరిహారం క్రింద 13 లక్షలు మాత్రమే వచ్చాయని తెలిపారు. రఘునాథపాలెం లోనే 200 కోట్లతో యంగ్ ఇండియా సమీకృత గురుకులం, వైద్య కళాశాల నిర్మిస్తున్నామని అన్నారు. విద్యతోపాటు క్రీడలను కూడా ప్రోత్సహిస్తూ యంగ్ ఇండియా విద్యా సంస్థలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. రఘునాధ పాలెంలో స్టేడియం, ప్రపంచంలో 130 దేశాలలో విద్యాసంస్థలు నడిపే స్వామి నారాయణ సంస్థను ఇక్కడ ఏర్పాటు చేస్తున్నామని, దీని ద్వారా గిరిజనులకు ఉచితంగా విద్య అందుతుందని అన్నారు. కుటుంబంలో ఒకరు బాగా చదువుకుంటే పేదరికం దూరం అవుతుందని అన్నారు. మండలంలోని 36 చెరువులకు సమృద్ధిగా జూలై వరకు నీరు విడుదల అవుతుందని, అవసరమైన పైప్ లైన్ పనులు పూర్తి చేయాలని అన్నారు. నీటి సమస్య ఇకపై ఉండదని రైతులు లాభసాటి పంటల ఆయిల్ పామ్ సాగు చేయాలని, అంతర్ పంటలు సాగు ద్వారా ఆదాయం లభిస్తుందని,హాఃప్రతి ఎకరానికి 51 వేల రూపాయల వరకు సబ్సిడీ కల్పించి డ్రిప్ సౌకర్యం మొక్కలు అందిస్తామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ ల ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, పేదలకు సన్న బియ్యం, ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు, 2 లక్షల రుణమాఫీ, సన్న వడ్లకు క్వింటాల్ 500 రూపాయల బోనస్ వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ఆర్థిక కష్టాలు ఉన్నప్పటికీ ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. బుగ్గ వాగు దగ్గర కాలువ పనులు ఆలస్యం అవుతున్నాయని లిఫ్ట్ పనులు చేపట్టామని, త్వరలో కాలువ పనులు కూడా పూర్తి చేస్తామని అన్నారు. వర్షాలు ఉన్నప్పుడు గ్రావిటీ ద్వారా, లేని పక్షంలోహాఃలిఫ్ట్ ద్వారా ప్రజలకు తప్పనిసరిగా నీరు అందిస్తామని అన్నారు. ప్రభుత్వం ఇచ్చే పథకాలను వినియోగించుకుంటూ సమాజంలో మనం నిలబడాలని, ప్రతిదానికి ప్రభుత్వం సహాయం చేయాలంటే కుదరదని, మనం కట్టే పన్నులు మాత్రమే మనకు వస్తున్నాయని మంత్రి తెలిపారు. అనంతరం మత్స్యకార మహిళా సహకార సంఘం సభ్యులకు గుర్తింపు కార్డులను పంపిణీ చేసారు. అంతకుముందు మంత్రి, వైద్య కళాశాల నిర్మాణ ప్రదేశాన్ని పరిశీలించి శంకుస్థాపన పనుల ఏర్పాట్లపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. బాలాపేట-బల్లెపల్లి వద్ద జరుగుతున్న కాల్వ పనులను పరిశీలించి, అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, జిల్లా మత్స్య శాఖ అధికారి శివప్రసాద్, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆడ కూతురికి జన్మనిచ్చిన తల్లిదండ్రులకు సన్మానం





**కారేపల్లి, మే 07, ప్రజా జ్యోతి :** ఆడపిల్లలలు తల్లిదండ్రులకు భారంగా కాకుండా వరంలా భావించాలని,ఆడపిల్ల పుట్టడం అదృష్టమని మండల ప్రత్యేక అధికారి కె.నవీన్ బాబు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. సురేందర్, ఎంపీఓ మల్లెల రవీంద్ర ప్రసాద్ లు అన్నారు.బుధవారం రావోజీ తండాలో మా పాప మణిదీపం కార్యక్రమంలో భాగంగా ఆడపిల్లకు జన్మనిచ్చిన దంపతులకు శాలువాకప్పి సత్కరించారు.కలెక్టర్ ఆదేశాల మేరకు ఆడపిల్ల పుట్టిన వారి ఇంటికి అధికారులు వెళ్లి కలెక్టర్ ద్వారా పంపించినటువంటి స్వీట్ బాక్స్,శాలువాతో ఆ దపతులను సత్కరించి,ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మన ఆలోచనల్లో మార్పు వస్తే ఇంట్లో పుట్టిన ఆడపిల్లలకు,మగ పిల్లలతో సమానంగా చూడడం జరుగుతుందని అన్నారు. ఆడపిల్లలకు మంచి విద్య, వారి అభివృద్ధికి ప్రోత్సాహం అందజే యాలని తెలిపారు.ఆడపిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం అమ్మాయి ఆశించిన మేరకు చదువుకున్న తర్వాత ఉద్యోగం లేదా వ్యాపారంలో స్థిరపడి వారి భావాలకు గౌరవం ఇస్తూ కుటుంబ సభ్యులు తోడుగా నిలువాలని అన్నారు.స్త్రీ, పురుషుల మధ్య వ్యత్యాసం సమాజంలో తొలగించాలని,సమాజంలో ఆడపిల్ల ఆవశ్యకత ఏలాంటిదోహాఃవివరించారు. ఈ కార్యక్రమములో ఎమ్మార్వో ఎస్. సంపత్ కుమార్,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నరేందర్ రావు, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఐసి ఏజెంట్ కు ఘన సన్మానం



**కారేపల్లి, మే7, ప్రజా జ్యోతి :** ఇన్సూరెన్స్ రంగంలో ప్రతిష్టాత్మకమైన ఎం.డి.అర్.టి ఏజెంట్గా ఆరోసారి అర్హత సాధించిన కారేపల్లి కి చెందిన సీనియర్ ఎల్ఐసి ఏజెంట్ ఇందుర్తి సురేందర్ రెడ్డిని ఎల్ఐసి సంస్థ వరంగల్ డివిజన్ సీనియర్ డివిజనల్ మేనేజర్లు కె. సుధాకర్ బాబు, ఎం.సుబ్రహ్మణ్యన్,మార్కెటింగ్ మేనేజర్ ఎన్.గోపాలకృష్ణ లు బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాలసీదారులకు ఎల్ఐసి అధికారులకు సురేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# గ్యాస్ సిలిండర్ బాధితులకు ఆర్థిక సాయం

తల్లాడ, మే 7 (ప్రజా జ్యోతి న్యూస్): తల్లాడ మండలం పాత మిట్టపల్లి గ్రామంలో గ్యాస్ సిలిండర్ బాధితులకు ఎం ఎం హెచ్ హెచ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం బాధిత కుటుంబాలకు లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఇటీవల జరిగిన గ్యాస్ సిలిండర్ ప్రమాదంలో ఇరువురు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న ఫౌండేషన్ బాధ్యులు లక్ష రూపాయలు అందించి ఆ కుటుంబానికి అండగా ఉన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ బాధ్యులు వడ్డాణపు నరేష్, పోన్న శ్రీకాంత్, చిట్టెం బ్రహ్మం, ఆజయ్, మారేష్, పెంట్ సాహెబ్, బాలు పాల్గొన్నారు.



## ఆరు బయట మద్యం తాగుతున్నారా కటకటాల్లోకె



**కూసుమంచి, మే 7 (ప్రజా జ్యోతి) :** ప్రజలకు ఇబ్బందులు కలిగే విధంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం నేరమని కూసుమంచి హెడ్ కానిస్టేబుల్ పి శ్రీనివాస్ అన్నారు. బుధవారం సాయంత్రం పట్టణ సమీపంలోని సబ్ స్టేషన్ ఎదురుగా లింగారాం తండా రోడ్డులోని వెహికల్ చెకింగ్ చేస్తుండగా ఓ వెంచర్లో మోటార్ సైకిల్ నిలిపి ఓ వ్యక్తి మద్యం తాగుతుండగా గమనించిన పోలీసులు వారిని బ్రీత్ ఎనైజర్ ద్వారా పరీక్ష చేసి కేసు నమోదు చేయడం జరిగిందని హెడ్ కానిస్టేబుల్ పి. శ్రీనివాస్ తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడపటం కానీ, ఇతర వాహనాలకు ఇబ్బంది కలిగేలా వాహనాలు నడపటం, బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగడం వంటివి చట్టరీత్యా నేరమని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. ఆయా ప్రదేశాల్లో నిఘా ఉంచామని, ఎవరైనా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించినా కానీ,ఎవరికైనా ప్రజలకు ఇబ్బందులు కలిగేలా బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగితే చర్యలు తప్పవని హెడ్ కానిస్టేబుల్ పల్లపు శ్రీనివాస్ తెలిపారు. ఏ ప్రజా ప్రతినిధి ఫోన్ చేసిన కూడా వదిలిపెట్టేది లేదని హెడ్ కానిస్టేబుల్ పల్లపు శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, కానిస్టేబుల్స్ ఖదీర్ అహ్మద్, నాగరాజు, రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## పినపాకలో మా ఇంటి మణిదీపం కార్యక్రమం



**తల్లాడ, మే 7 (ప్రజా జ్యోతి న్యూస్) :** తల్లాడ మండలంలోని పినపాక గ్రామంలో మా ఇంటి మణి దీపం కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల స్పెషల్ ఆఫీసర్ శివకుమార్ పాప తల్లీ తండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆడపిల్ల ఇంటికి అదృష్టం అని ఆడపిల్లలు ఇంటికి సమాజానికి గౌరవ ప్రదం అని తెలియజేసారు. ఈ కార్యక్రమానికి సూపర్వైజర్ రోజా, సత్యవతి, రత్నకుమారి, చందర్, పంచాయతీ సెక్రటరీ దుర్గా ప్రసాద్, అనుమాన్నపూర్ణ, ఆశా, సునీత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన సివిల్ సప్లై అధికారి శ్రీలత



**కూసుమంచి, మే 7 (ప్రజా జ్యోతి) :** కూసుమంచి మండలంలోని చేగోమ్మ మరియు జీళ్లచెరువు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సివిల్ సప్లయిస్ అధికారి శ్రీలత సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె రైతులతో కొనుగోలు కేంద్రాలలో ఏమైనా సమస్యలు ఉన్నయా అని అడిగి తెలుసుకున్నారు. బస్తాలు మరియు లారీలను అవసరానికి అనుగుణంగా పంపిస్తామని తెలియజేశారు. తేమ శాతం రాగానే కాటాలు వేయించి కొనుగోలు త్వరితగతిన పూర్తి చేయాలని సెంట్రల్ ఇంచార్జ్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీమతి వాణి, ఏఈఓ రవీందర్ రైతులు పాల్గొన్నారు.

## వైరా లయన్స్ క్లబ్ 20ఏళ్లు పూర్తి చేసుకోవడం ఎంతో గర్వకారణం

### ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ

### నూతన అధ్యక్షులుగా బుచ్చి రామారావు



**తల్లాడ(వైరా), మే 7 (ప్రజా జ్యోతి న్యూస్) :** వైరా లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షుడిగా క్లబ్బు సీనియర్ సభ్యులు ఏడు నూతల బుచ్చి రామారావు 2025.26 సంవత్సరానికి గాను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు వైరా క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు తెలిపారు .వైరాలో శ్రీ సాయి మందిరంలో బుధవారం బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ మీటింగు లో ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళి కృష్ణ సమక్షంలో బుచ్చి రామారావు ఏకగ్రీవ ఎన్నికైనట్లు ఆయన ప్రకటించారు. 2025. 26. సంవత్సరానికి గాను లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా వై బుచ్చి రామారావు ఉపాధ్యక్షులుగా రంగా సత్యనారాయణ రెండవ వైస్ ప్రెసిడెంట్ గా ఏపూరి రాజారావు సెక్రటరీగా చెరుకూరి శ్రీనివాసరావు కోశాధికారిగా గద్దె నీరజ జీఎస్టీ కోఆర్డినేటర్ గా కన్యధారి హనుమాయమ్మ జిఎంటి కోఆర్డినేటర్ గా కొల్లా రాంబాబు జిఈటి కోఆర్డినేటర్ గా షేక్ లాల్ అహ్మద్ క్లబ్ పిఆర్ఓ గా పులి కృష్ణార్జున రావు ఎన్నికైనట్లు చింతలపూడి వెంకటేశ్వరరావు తెలిపారు. అనంతరం ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆఫ్ వైరా 19 సంవత్సరాలు పూర్తి చేసుకుని 20 వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంలో ఆయన హర్షం ప్రకటించారు. వైరా లయన్స్ క్లబ్ గొప్ప చరిత్ర కలిగిందని అందుకు పూర్వపు అధ్యక్షులు సహకారం క్లబ్బు సభ్యులు అంకితభావంగా పనిచేయడం వలన క్లబ్బుకు చాలా గర్వకారణం అని ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం క్లబ్బుకు ఆదర్శంగా నిలిచిందని అన్నారు. లయన్స్ క్లబ్ డైరెక్టర్స్ జీఎస్టీ కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ లగడపాటి ప్రభాకర్ రావు జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేందర్ రావు క్లబ్ సెక్రటరీ అబ్బూరి రమేష్ జిల్లా కమిటీ సభ్యులు వనమా విశ్వేశ్వరరావు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి నూకల శ్రీనివాసరావు నూకల ప్రసాదరావు మాదినేని సునీత గజ్జల కృష్ణమూర్తి డాక్టర్ తుమ్మ శ్రీనివాస్ రెడ్డి చింతనపు వెంకటయ్య చింతోజు నాగేశ్వరరావు క్లబ్ సభ్యులు కట్ల సురేష్ నల్లమోతు లక్ష్మీనారాయణ మాదినేని దుర్గాప్రసాద్ వీరారెడ్డి నంబూరి రామారావు కొమిరిశెట్టి శ్రీధర్ దాసు మిట్టపల్లి వెంకటరమణ మిట్టపల్లి శివ మిట్టపల్లి నాగేశ్వరరావు తదితరులు నూతన కమిటీకి అభినందనలు తెలియజేశారు.

## ప్రధాని మోదీకి ప్రత్యేక అభినందనలు..

### బిజెపి జాతీయ నాయకులు పొంగులేటి సుధాకర్ రెడ్డి..



**తల్లాడ(వైరా), మే 7 (ప్రజా జ్యోతి న్యూస్):** వైరాలో జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు అధ్యక్షతన ఆపరేషన్ సింధూర్ విజయవంతమైన సందర్భంగా ప్రధాని మోదీకి త్రివిధ దళాల సైనికులకు వందనం అభివందనం సమర్పించే కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జాతీయ నాయకులు తమిళనాడు కర్ణాటక రాష్ట్రాల సహ ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు. ప్రధమంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి అభినందనలు తెలుపుతూ దేశ సైనికులకు ఈ ఆపరేషన్ విజయవంతనికి కృషిచేసిన త్రివిధ దళాధిపతులకు ప్రధానమంత్రి మోడీకి ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు పెహగములో నరమేదంసృష్టించిన ఉగ్రవాదులకు తగిన బుద్ధి చెప్పారని ప్రోత్సహిస్తున్న పాకిస్తాన్లోని ఉగ్రస్తావరాలపై రాత్రి మిస్సైలతో దాడి చేసి ఉగ్రముఖలను మట్టు పెట్టించిన ఘనుడు మోడీయే అని కొనియాడారు ప్రపంచ దేశాలు యావత్తు ఈ ఉగ్రదాడిని ఖండిస్తూ మనకు మద్దతు తెలియజేయడం ఎంతో గొప్ప అని ఆ సాధన ప్రధాని నరేంద్ర మోడీ చేశారని తెలిపారు విజయవంతంగా మెరుపు దాడి చేశారని ఈ దాడికి పాకిస్తాన్ కాకా వికలమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సన్నెఉదయ్ ప్రతాప్ జిల్లా ప్రధాన కార్యదర్శి నున్న రవికుమార్ నాయకులు గుమ్మా రామకృష్ణ భాస్కర్నే వీరంరాజు మందడపు సుబ్బారావు దొడ్డ అరుణ మంద సరస్వతి మట్ట ప్రసాద్ ఆపతి వెంకట రామారావు చలానాగులు గాధ కృష్ణారావు పెరిక కిరణ్ గౌడ్ సమ్మెట రాంబాబు వేముల వెంకటనారాయణ చల్లా నరేష్ తమ్మిశెట్టి కృష్ణ పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూర్ విజయం చాలా సంతోషకరం

### తిరుమలాయపాలెం మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు లంజపల్లి శ్రీనివాస్



**తిరుమలాయపాలెం, మే 7, ప్రజా జ్యోతి :** మంగళవారం రాత్రి ఒంటిగంట సమయంలో భారత్ యొక్క ఆర్మీ పాకిస్తాన్లోని ఉగ్రవాద శిబిరాలు, నివాసాలపై 9 చోట్ల దాడి చేసి విజయవంతంగా ఉగ్రవాదులను నిర్మూలించడం పట్ల భారతజాతి మొత్తం ఈరోజు భారత ఆర్మీకి అభినందనలు తెలుపుతూ సంతోషాన్ని వ్యక్తం చేస్తుందని తిరుమలాయపాలెం మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు లంజపల్లి శ్రీనివాస్ అన్నారు. ముఖ్యంగా పాకిస్తాన్ ఆ దేశంలోని ప్రజల గురించి వారి యొక్క అభివృద్ధి గురించి ఆలోచించకుండా భారతదేశం మీద ఉన్న అక్కస్సుతో పాకిస్తాన్లో ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తూ వారికి అండదండలుగా నిలుస్తూ ప్రపంచంలో జరిగే అన్ని ఉగ్రదాడులకు పరోక్షంగా సహకరిస్తుందని, ఇప్పటికైనా ఇది మానుకోకపోతే ప్రపంచ పటంలో పాకిస్థాన్ ఉనికి ఉండకుండా పోతుందని, ఇకనుంచి అయినా బుద్ధి తెచ్చుకొని తన ప్రజలకు మేలు చేసే విధంగా ఎలా అభివృద్ధి చెందాలో ఆలోచించాలని హితవు పలికారు. భారతదేశం శాంతి కాముక దేశం కానీ మన ప్రజలపై ఎవరైనా అన్యాయంగా దాడి చేస్తే మాత్రం చూస్తూ ఊరుకునే పరిస్థితి ఈ రోజుల్లో లేదని ఈ సింధూర్ దాడితో ప్రపంచానికి అర్థమయ్యేటట్లు చేసిందని అన్నారు. మన భారతదేశంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలు వారి యొక్క రాజకీయ అజెండాలను పక్కనపెట్టి ఏకతాటిపై భారత దేశ ప్రభుత్వానికి అండగా ఉండి ఇంకా ఏ దేశము భారతదేశం వైపు కన్నెత్తి చూడకుండా ఉండేలా చేయడానికి అందరూ సహకరించాలని అన్నారు. ప్రజలందరూ కూడా ఇలాంటి ప్రత్యేక పరిస్థితులు ఉన్న సమయంలో ప్రభుత్వం చెప్పే సూచనలను పాటించి ప్రతి ఒక్కరూ మన ఇండియన్ ఆర్మీకి భారత ప్రభుత్వానికి సహకరించాలని కోరారు.

# రోడ్డెక్కిన అన్నదాత... ఎర్రటి ఎండలో ఆందోళన..



**తల్లాడ, మే 7 ( ప్రజా జ్యోతి న్యూస్):** మొన్నటిదాకా పంటను పండించుకునేందుకు ఆగమైన రైతులు ఇప్పుడు ధాన్యం అమ్ముకునేందుకు అరియాస పడుతున్నారు. ధాన్యం కొనుగోలులో సర్కారు నిర్లక్ష్యం అధికారుల అలసత్వంపై రైతన్న ఆగ్రహిస్తున్నాడు.బుధవారం తల్లాడ మండలం స్థానిక రింగ్ రోడ్ లో రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రైతులు హాజరై మండుటి ఎండను సైతం లెక్కచేయకుండా ధర్నా చేశారు. ప్రభుత్వం తీరును ఎండగడుతూ చిరుధాన్యం తెస్తే రోజులు గడుస్తున్న కాటా పెట్టడం లేదని రైతులను ఇలా ఇబ్బంది పెట్టటం ఇదేం పద్ధతి అంటూ ప్రశ్నించారు.అనంతరం సిపిఎం సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి రైతు సంఘం నాయకుడు సేలం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ తల్లాడ మండలంలో కుర్నవల్లి గ్రామంలో ఉన్నటువంటి ధాన్యాన్ని గని సంచులు ఇచ్చి ధాన్యాన్ని కాటా వేసి సక్రమంగా లారీల ద్వారా మిల్లులకు తరలించాలని.గత కొద్ది రోజుల నుంచి అధికారులకు మరియు స్థానిక ఎమ్మెల్యేకి వినతి పత్రాల ద్వారా అలాగే వ్యక్తిగత ఫోన్ల ద్వారా మా యొక్క మొర విన్నవించామని కానీ హఠాత్తుగా మంగళవారం రాత్రి కురిసిన వానకి శాతం వచ్చిన దాన్యం మొత్తం తడిసి ముద్దయింది. ప్రభుత్వం యొక్క బాధ్యతారహితంగా నే యొక్క ధాన్యం అకాల వర్షానికి తడిసిపోయాయని ఆగ్రహించిన రైతులు వెయ్యి మంది రైతులతో స్థానిక రింగ్రోడ్లో ధర్నా నిర్వహించామని.స్థానిక ఎమ్మార్వో ని మాకు గన్ని బ్యాగ్స్ కావాలని అడగగా గత పది రోజుల నుంచి నాలుగు లారీలను 20వేల గన్ని బ్యాగులను పంపిస్తానని చెప్పిన ఎమ్మార్వో ఇప్పటిదాకా ఇలాంటి పరిష్కారం చేయలేదు కాబట్టే వారు మాట మీద మనకు నమ్మకం పోయి ఈ రోజు రైతన్న రోడ్ఎక్కాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారన్నారు.అధికారులు స్పందించి మాకు తగిన న్యాయం చేయవలసిందిగా లేకపోతే రానున్న రోజులో ధర్నా ఉధృతంగా ఉంటుందని హెచ్చరించారు. అనంతరం ఎమ్మార్వో సాయంత్రం లాగా పరిష్కరిస్తానని చెప్పగా ధర్నా విర్మించుకున్నారు.

**తహశీల్దార్ సురేష్ వివరణ..**

రైతన్న బాధ మాకు తెలుసు..కానీ రైతులు ధాన్యం నింపటానికి గన్ని బ్యాగ్స్ అడుగుతున్నారు ఒకవేళ గన్ని బ్యాగ్స్ ఇస్తే ట్రక్ సీట్ ఇచ్చి లారీలు కూడా పంపించాల్సి వస్తుంది కాబట్టే లారీ ట్రాన్స్పోర్ట్ వారితో కూడా మాట్లాడుతున్నాను. రైతులు అడిగిన విధంగానే 20వేల గని బ్యాగ్స్ మరియు 4 లారీలను బుధవారం సాయంత్రం 4గంటలకు పంపిస్తానని. ఈ సమస్యపై ఉన్నత పై అధికారులకు డియం, సీసి,ఆర్డిఓ కి చెప్పానని అలాగే హనుమకొండ వెళ్లిన లారీలు ఈరోజు వస్తాయని రెండు రోజుల్లో పూర్తిగా ధాన్యం కొనుగోలు చేస్తామని ఈ సమస్యను పూర్తిగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## పురుగు మందుల షాపులను తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య



**కూసుమంచి, మే 7 (ప్రజా జ్యోతి) :** కూసుమంచి మండలంలోని నాయకన్ గూడెం, పాలేరు కూసుమంచి గ్రామాలలోని ఎరువులు, పురుగుమందులు విత్తన దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎరువుల విక్రయాలను పిఓఎస్ మిషన్ ద్వారా మాత్రమే చేయాలని సూచించారు. వానకాలం ప్రారంభం కానున్న నేపథ్యంలో రైతులకు అవసరమైన నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచాలని డీలర్లకు సూచించారు. ఎరువులు, పురుగు మందులు మరియు విత్తనాలకు సంబంధించి స్టాక్ రిజిస్టర్ లను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని, డీలర్లు తప్పనిసరిగా లైసెన్స్ ను ప్రదర్శించాలని స్టాక్ బోర్డ్ ను ధరల పట్టికను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని సూచించారు. ఓ ఫార్మ్ పీసీలు తప్పనిసరిగా లైసెన్స్ లో పొందుపరచాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి పాల్గొన్నారు.



## కుక్కల తండాలో భూమి విషయంలో హత్య చేసిన నిందితులకు జీవిత ఖైదు

### భూ పంచాయతీల విషయాలలో దళారులను నమ్మి మోసపోకండి

### ఎస్సై కూచిపూడి జగదీష్



**తిరుమలయపాలెం, మే 7, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మండలం మేకల తండ గ్రామపంచాయతీ శివారు గల కుక్కల తండ గ్రామంలో 2023 జులై 23 న భూ తగాదా విషయంలో జరిగిన ఘర్షణలో ఇస్లావత్ భద్రు తలకు బలమైన గాయం కావడంతో హాస్పిటల్లో చికిత్స పొందుతూ జులై 30 న మరణించినాడు. అట్టి కేసును అప్పటి తిరుమలాయపాలెం ఎస్సై వరాల శ్రీనివాస్, అప్పటి కూసుమంచి సీఐ కంది జితేందర్ క్రైమ్ 158/2023 %ఖ/o 294 (ఎ), 324, 326, 302 తీ/ష 34 ూజ% క్రింద కేసు నమోదు చేసి 10 మంది నిందితులను రిమాండ్ చేసి కోర్టు నందు హాజరు పరచడమైనది. అట్టి కేసు యొక్క జడ్జిమెంట్ తీర్పును డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టు జడ్జి బి. రాజగోపాల్ బుధవారం తీర్పు ఇవ్వడం జరిగింది. కుక్కల తండా కు చెందిన నిందితులు బోడ రవి, ఇస్లావత్ కిషన్, ఇస్లావత్, ముగ్గురికి జీవిత ఖైదు (లైఫ్ ) శిక్షతోపాటు, ప్రతి ఒక్కరికి 5000 రూపాయల చొప్పున జరిమానా విధించడం జరిగింది. మిగిలిన ఏడుగురు నిందితులకు ఒక్కొక్కరికి పదివేల రూపాయల చొప్పున జరిమానా విధించడం జరిగింది. ఇట్టి కేసును నడిపించి నిందితులకు శిక్ష పడేటట్లు చేసిన కూసుమంచి ప్రస్తుత సీఐ తోట సంజీవ్ , ప్రస్తుత తిరుమలాయపాలెం ఎస్సై కూచిపూడి జగదీష్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఏ. శంకర్, కోర్టు కానిస్టేబుల్ ఎల్. భద్రాజి, కోర్ట్ లైజనింగ్ ఆఫీసర్ ఎస్సై కే. శ్రీకాంత్, కోర్టు ప్రాసెస్ హెూంగార్డ్ ఆఫీసర్ బి. వెంకన్న ను ఖమ్మం పోలీస్ కమిషనర్ శ్రీ. సునీల్ దత్ అభినందించారు. ఈ విషయమై తిరుమలాయపాలెం ఎస్సై కూచిపూడి జగదీష్ మాట్లాడుతూ భూ పంచాయతీ విషయాలలో జోక్యం చేసుకొని రాజీ కుదురుస్తామని చెప్పే దళారుల మాటలు నమ్మి మోసపోరాదని, వారు ఎంతటి వారైనా చట్టం ముందు శిక్షకు అర్హులవుతారని తెలియజేశారు.

## పోలీస్ సిబ్బందికి ఆటోమేటెడ్ మల్టీ-మోడల్ బయోమెట్రిక్ ఐడెంటిఫికేషన్ సిస్టమ్ (AMBIS) శిక్షణ

**ఖమ్మం ప్రతినిధి, ప్రజా జ్యోతి ) :** స్థానిక ఆటోమేటెడ్ మల్టీ-మోడల్ బయోమెట్రిక్ ఐడెంటిఫికేషన్ సిస్టమ్ (%ూవీడీ×ూ%) అనేది నేరం జరిగిన ప్రదేశాల నుండి నేరస్థుల వేలిముద్రలు, అరచేతి ముద్రలు మరియు ఐరిస్ స్కాన్ డేటా ఆధారంగా నేరాలను గుర్తించడానికి ఒక అధునాతన నేర గుర్తింపు వ్యవస్థ అని క్లూస్ టీమ్ ఇన్స్పెక్టర్ నరేష్ తెలిపారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు పోలీస్ సిబ్బందికి ఏ ఎం బి ఐ ఎస్ యొక్క సాంకేతికత పరిజ్ఞానాన్ని సక్రమంగా సద్వినియోగం చేసుకునేందుకు ఒకరోజు శిక్షణ తరగతులు పోలీస్ శిక్షణ కేంద్రంలో నిర్వహించారు. ఫింగర్-ఇంప్రెషన్ మరియు పామ్-ప్రింట్ ముద్రలను ఉపయోగించి నేరస్థులను గుర్తించడానికి తెలంగాణ పోలీసులు ఏ ఎఫ్ ఐ ఎస్ (ఆటోమేటెడ్ ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ సిస్టమ్) ను ఉపయోగిస్తున్నారు. కొత్త క్రిమినల్ ప్రొసీజర్ (ఐడెంటిఫికేషన్) యాక్ట్, 2022 అమలులో భాగంగా, తెలంగాణ పోలీసులు తన సాంకేతికతను ఆటోమేటెడ్ మల్టీమోడల్ బయోమెట్రిక్ ఐడెంటిఫికేషన్ సిస్టమ్ (అంబిస్) కు అప్గ్రేడ్ చేశారని తెలిపారు. బయోమెట్రిక్ డేటా సేకరణ యొక్క పరిధిని విస్తరించి, ఇందులో ఐరిస్, ముఖం, పాద ముద్రలు, భౌతిక కొలతల నిల్వ (ఎత్తు మరియు బరువు), సంతకాలు, చేతివ్రాతలు గుర్తించటం జరుగుతుంది. పోలీసు పెట్రోలింగ్ బృందం మొబైల్ సెక్యూరిటీ చెక్ డివైస్ ఉపయోగించడం ద్వారా అనుమానితుడికి నేర చరిత్రలు ఉన్నాయా లేదా అనేది అక్కడికక్కడే నిర్ధారించగలదని తెలిపారు. నేరం జరిగిన ప్రదేశంలో వేలిముద్రల ఆధారంగా నేరాన్ని గుర్తించడంతో పాటు, ఈ విధానం 100% ఖచ్చితత్వంతో నేరస్థులను గుర్తించడంలో సహాయపడుతుందని తెలిపారు

## కుటుంబ విజయాల్లో నారీమణులదే ముఖ్య పాత్ర

### ఎంపీడీవో చంద్రశేఖర్

**కల్లూరు, మే7(ప్రజా జ్యోతి ) :** కుటుంబ విజయాలలో నారీమణులదే ముఖ్య పాత్ర అని ఎంపీడీవో చంద్రశేఖర్ అన్నారు. బుధవారం కల్లూరు జిపి పరిధిలో అంబేద్కర్ నగర్ లోని రొయ్యల సుజాత, కిషోర్ దంపతుల బాలింత గృహంలో ఐసిడిఎస్ కల్లూరు సెక్టార్ సూపర్వైజర్ సంధ్యారాణి ఆధ్వర్యంలో నిర్వహించిన మా ఇంటి మణి దీపం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో చంద్రశేఖర్ అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి ఆడపిల్లలు అన్ని రంగాల్లో ప్రథమ స్థానంలో ఉన్నారని,ఏ సి డి పి ఓ రత్తమ్మ మాట్లాడుతూ భేటీ జన్మోత్సవ్ కార్యక్రమంలో భాగంగా న్యూ బార్న్ బేబీ సెలబ్రేషన్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నామన్నారు. బాలింత సుజాత కుటుంబ సభ్యులందరినీ శాలువాతో ఘనంగా సన్మానించి, ప్రశంసా పత్రాన్ని, స్వీట్ బాక్స్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు రాజకుమారి,సావిత్రి, హేమలత,శ్రీలక్ష్మి ఆయా మౌనిక, ఆశా కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.

